ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

రీజనల్ మేనేజరు వారి కార్యాలయం,
విశాఖపట్నం, తేది.21.02.2012.

నెం.పి1/684(1)/2012 ఆర్.ఎం.విశాఖ

ట్రైనింగ్ యిచ్చుట ద్వారా డ్రైవర్ ఉద్యోగ భర్తీ కొరకు

విశాఖపట్నం రీజయన్ పరిధిలో షెడ్యూల్ తెగలు (ఎస్.టి)కు కేటాయించిన "బేక్ లాగ్" డ్రైవర్ ఉద్యోగములకు ట్రైనింగ్ స్కీమ్ ద్వారా భర్తీ చేయు నిమిత్తము ఉద్యోగ ప్రకటన.

ఈ క్రింద తెలుపబడిన అర్హతలు కలిగిన విశాఖపట్నం జిల్లాకు చెందిన షెడ్యూల్ తెగల అభ్యర్థుల నుండి ఎ.పి.ఎస్.ఆర్.టి.సి విశాఖపట్నం రీజియన్ లో డ్రైవరు ఉద్యోగముల కొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

బేక్ లాగ్ ఖాళీల సంఖ్య .. 115

నెలసరి జీతము .. **రూ:: 7,880.00** నెలవారీ ఏక మొత్తం ప్రతిఫలం
మీద నవరించిన అర్హతలు మేరకు కాంట్రాక్టు ప్రాతిపదికపై.

అర్హతలు:

1. అభ్యర్థులు తప్పనిసరిగా దరఖాస్తు చివరి తేది నాటికి ఒక సంవత్సరం తక్కువ కాని వ్యవధితో సరవధికంగా హెచ్.టి.వి. లైసెన్స్ కలిగి వుండవలెను.
2. ఎత్తు 160 సెంటిమీటర్లు కన్న తక్కువ ఉండరాదు.
3. ఒక ప్రాంతీయ భాష అనగా తెలుగు లేదా ఉర్దూ చదువ గలిగి వ్రాయగలిగి వుండవలెను.
4. 01.07.2012 నాటికి వయస్సు 22 సంవత్సరములకు ఎక్కువ మరియు 45 సంవత్సరములకు తక్కువగా వుండరాదు.
5. ఇండియన్ యూనియన్ యొక్క రక్షణ దళాలలో మాజీ సభ్యులైన మాజీ సైనికోద్యోగులు మిలటరీ, హెవీ డ్యూటీ వాహనాల లైసెన్సు కలిగి వున్న వ్యవధి లైసెన్సు వ్యవధిగా గణించుటకు అనుమతించబడతారు. అటువంటి వ్యక్తుల నిర్ణీత వయోపరిమితి 45 సంవత్సరములకు సడలించబడతారు.

పైన తెలిపిన 115 ఖాళీలు నింపుటకు అవసరమైన అభ్యర్థులు అనగా ఒక సంవత్సరం హెవీ ట్రాన్స్ పోర్టు వాహనాల(HTV)లైసెన్సు కలిగి వున్న అభ్యర్థులు దొరకనిచో అభ్యర్థులు దరఖాస్తు చివరి తేదీ నాటికి లైట్ మోటారు వాహనాల లైసెన్సు 4(నాలుగు) సంవత్సరములు అనుభవము కలిగిన అభ్యర్థులు కూడా పై ఉద్యోగమునకు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులు . ఎత్తు, వయస్సు, చదువుట, వ్రాయుట అన్నియు పైన తెలిపినవే వర్తించును.

Contd..2

పై అర్హతలు కలిగిన అభ్యర్థులు 01.03.2012 నుండి విశాఖపట్నం రీజయన్ పరిధిలో గల 9 డిపో లలో డ్రైవర్ ఉద్యోగమునకు దరఖాస్తులు పొందవచ్చును మరియు దరఖాస్తు రూ.100.00 (అక్షరాల వందరూపాయలు మాత్రమే)నగదు రూపములో చెల్లించి ఏ డిపోలో దరఖాస్తు తీసుకున్నారో తిరిగి అదే డిపోలో సంబంధిత జెరాక్స్ కాపీలను జతపరచి ఇవ్వవలెను.

పూర్తి చేసిన దరఖాస్తుకు జతపరచవలసిన డాక్యుమెంట్స్:

1. పుట్టిన తేది సర్టిఫికేట్
2. విద్యార్హత సర్టిఫికేట్
3. డ్రైవింగ్ లైసెన్స్
4. సంబంధిత ఆర్.టి.ఒ గారిచ్చిన డ్రైవింగ్ లైసెన్స్ యొక్క జెన్యూన్ సర్టిఫికేట్
5. ఇంటిగ్రేటెడ్ కేస్టు సర్టిఫికేట్ (లేన పక్షములో)ఇంటర్వ్యూ తేది నాటికి 6నెలల లోపు సంబంధిత తహశిల్దారు గారిచే జారీ చేయబడిన కేస్టు సర్టిఫికేట్ (కుల ధృవీకరణ పత్రము).
6. మాజీ సైనికోద్యోగుల విషయంలో డిశ్చార్జ్ సర్టిఫికేట్.
7. 20" X 10" సైజుగల స్వంత చిరునామా గల పోస్టలు స్టాంప్స్ అతికించిన రెండు కవర్లు.
8. అభ్యర్థులు ఏ విద్యాలయములో నైనా చదువుకొనని యెడల ఈ నోటిఫికేషన్ తేది నాటికి 7సంవత్సరముల నుండి విశాఖపట్నం జిల్లాలో నివసిస్తున్నట్లు రెసిడెన్సియల్ సర్టిఫికేట్ సంబంధిత రెవెన్యూ అధికారులు అనగా తహశిల్దార్ లేదా గ్రామ రెవెన్యూ అధికారి చే జారీ చేయబడినది వుండవలెను.

ఎంపిక అభ్యర్థుల యొక్క డ్రైవింగ్ నైపుణ్యం మరియు ఫిజికల్ ఫిట్‌నెస్ ఆధారముగా జరుగును. ఎంపికైన అభ్యర్థులు ఎ.పి.ఎస్.ఆర్.టి.సి జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కళాశాలలో 6 నెలలు శిక్షణ పొందవలసి యుండును. శిక్షణ పూర్తయిన తరువాత కమిటి వారు పెట్టిన డ్రైవింగ్ పరీక్షలో ఉత్తీర్ణులయిన అభ్యర్థులను ఎ.పి.ఎస్.ఆర్.టి.సి లొ డ్రైవరు గా నియమింపబడుదురు.

పూర్తి చేసిన దరఖాస్తులను తీసుకొనుటకు చివరి తేది.21.03.2012.

ఇట్లు
వై.జగదీష్ బాబు
రీజనల్ మేనేజరు
విశాఖపట్నం
Regional Manager
A. P. S. R. T. C.
Visakhapatnam

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

నెం.పి3/684(01)/12-ఆర్.యమ్.కె

రీజనల్ మేనేజరు వారి కార్యాలయము,
విజయవాడ, ది.24.02.2012.

ఉద్యోగప్రకటన

ఏ.పి.యస్.ఆర్.టి.సి కృష్ణా రీజియన్‌లో కండక్టర్ల ఉద్యోగాలకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన నెలకు రూ.6,570/-లు కన్సాలిడేటెడ్ వేతనంతో నియామకానికి అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

(1) ఉద్యోగముల ఖాళీల సంఖ్య - 254

గమనిక : పైన తెలిపిన ఉద్యోగముల సంఖ్య తాత్కాలికం మాత్రమే (పెరగవచ్చు/తగ్గవచ్చు)

(2) కండక్టరు ఉద్యోగమునకు అర్హత ప్రమాణాలు:

(ఎ) ఎస్.ఎస్.సి లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఎస్.ఎస్.సి. ఏక కాలములోఉత్తీర్ణులైన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

(బి) ఎత్తు 153 సెం॥మీ కన్నా తక్కువ ఉండరాదు.

(సి) 01.07.2012 నాటికి 21 సంవత్సరాల వయస్సు కన్నా ఎక్కువ మరియు 35 సం॥రాల వయస్సు కన్నా తక్కువ ఉండాలి.

(డి) ఎస్.సి, ఎస్.టి, బి.సి అభ్యర్థులకు గరిష్ట వయోపరిమితి 5 సం॥ల వరకు సడలింపు ఉండును.

(ఇ) మాజీ సైనికోద్యోగులైన అభ్యర్థులకు వారి వాస్తవ సర్వీసు+3 సం॥ల మేరకు సడలింపు ఉండును. గరిష్టంగా 45 సం॥లకు దాటరాదన్న దానికి లోబడి, భారతప్రభుత్వంలో రక్షణ సేవలు అందించిన వారికి ఈ సడలింపు ఉంటుంది.

(ఎఫ్) సంబంధిత అర్హతా పరీక్షలో అతడు/ఆమె హాజరైన లేదా మొదటిసారి హాజరైన సందర్భాన్ని బట్టి ఆ విద్యా సంవత్సరంతో ముగిసిన నాలుగు వరుస విద్యా సంవత్సరాల కంటే తక్కువ కాకుండా గల కాలానికి తప్పని సరిగా స్థానిక ప్రాంతానికి చెందినవారై ఉండాలి.

(జి) రాష్ట్ర ఉత్తర్వు అనగా కంబైండ్ మెరిట్ పైన స్థానికేతరులకు మరియు స్థానికులకు 20% మరియు స్థానిక అభ్యర్థులకు 80% అమలు చేయబడుతుంది.

(3) ఉద్యోగముల రిజర్వేషన్:

(ఎ) ఈ ఉద్యోగాల్లో 33.33% ఉద్యోగాలు మహిళా అభ్యర్థినిలకు రిజర్వుచేయబడినవి.

(బి) ఎస్.సి.లకు 15% రిజర్వేషన్, ఎస్.టి.లకు 6% రిజర్వేషన్ మరియు మాజీసైనికోద్యోగులకు 2% రిజర్వేషన్ కలదు.

(సి) బి.సిలకు 29% రిజర్వేషన్ (7% బి.సి-ఎ, 10% బిసి-బి, 1% బిసి-సి, 7% బిసి-డి మరియు బి.సి.ఇ -4%)

(డి) కండక్టరు ఉద్యోగములకు దరఖాస్తు చేసుకొనుటకు వికలాంగులు అర్హులు కారు.

గమనిక: బి.సి-'ఇ' తరగతికి చెందిన అభ్యర్థులు తమ కమ్యూనిటిని(ఉపకులం) దరఖాస్తు లో విధిగా వ్రాయవలెను. వారి నియామకము న్యాయస్థానమునందలి వ్యాజ్యముల ఫలితాలకు లోబడి మరియు ప్రభుత్వ ఆదేశాలకు లోబడి ఉండును.

(4) దరఖాస్తుల అమ్మకము:

(ఎ) ది.**01.03.2012** నుండి ది.**20.03.2012**. వరకు కండక్టరు ఉద్యోగములకొరకు దరఖాస్తు ఫారములు కృష్ణాజిల్లాలోని అన్ని డిపో మేనేజరు కార్యాలయములలో అన్ని పనిదినములలో ఉదయం 10.30 గం॥ నుండి సాయంత్రం 17.00 గం॥ వరకు అమ్మబడును. అభ్యర్థులు రూ.100/- చెల్లించి నిర్ణీతమైన దరఖాస్తు ఫారములను పొందవచ్చును.

త్రిప్పిచూడుము

(బి) ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలవద్ద తమ పేర్లను నమోదు చేసుకొనివుండి సదరు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీల ద్వారా ఈ ఉద్యోగాలకు స్పాన్సర్ చేయబడిన వారు మరియు జిల్లా సైనికవెల్ఫేర్ బోర్డు ద్వారా స్పాన్సర్ చేయబడిన మాజీసైనికోద్యోగులు కూడా రూ.100/-లు (వంద రూపాయిలు) చెల్లించి దరఖాస్తులను కొనుగోలు చేసి అవసరమైన అన్ని సర్టిఫికెట్ ప్రతులను జతపర్చి దరఖాస్తు చేయవలెను.

(సి) బయట ఏజెన్సీల నుండి కొనుగోలు చేసిన లేదా జిరాక్స్ తీసిన దరఖాస్తులు అంగీకరించబడవు.

(డి) ఒక అభ్యర్థి ఒక దరఖాస్తుకంటే ఎక్కువ దాఖలు చేయరాదు.

(5) దరఖాస్తు రిజిస్ట్రేషన్ మరియు ఫీజు:

ఎస్.సి/ఎస్.టి./బి.సిలకు చెందిన వారు మరియు మాజీ సైనికులు మినహా ఇతర అభ్యర్థులు పూర్తిచేసిన దరఖాస్తు ఫారములను దాఖలు చేయునప్పుడు రూ.100/- (వంద రూపాయిలు) రుసుము చెల్లించవలెను.

(6) దరఖాస్తు దాఖలు చేయుటకు చివరితేది: పూర్తి చేయబడిన దరఖాస్తులను, దరఖాస్తు కొనుగోలు చేయబడిన **డిపో మేనేజరు వారి కార్యాలయములోనే దాఖలు చేయాలి. దాఖలు చివరితేది: ది.20.03.2012 సాయంత్రం 05.00 గంటలలోపు మాత్రమే.**

(7) కండక్టరు పోస్టునకు ఎంపిక విధానము:

ఎస్.ఎస్.సి. లేదా తత్సమాన పరీక్షలో నిబంధనలమేరకు పొందిన మార్కులు, 22 సం॥ పూర్తిచేసిన తేది నుండి గాని లేదా ఎస్.ఎస్.సి.లేదా తత్సమాన పరీక్షగాని పాసైనతేది నుండి ఏది తర్వాత అయితే దాని నుండి 30 సం॥లు పూర్తిచేసిన తేదీ వరకు సంవత్సరమునకు 1 మార్కు చొప్పున మరియు ఆ తర్వాత 31 సం॥ల నుండి 34 సం॥లు పూర్తిచేయు వరకు సంవత్సరమునకు 2 మార్కులు చొప్పున గరిష్టంగా 17 వెయిటేజి మార్కులకు లోబడి అత్యధిక మార్కులు పొందిన స్త్రీ మరియు పురుష అభ్యర్థులు ఖాళీలుఉన్న సంఖ్యను బట్టి(పురుషులు 1:3, మహిళలు 1:5 నిష్పత్తిలో) సర్టిఫికెట్ల పరిశీలన కొరకు, ఆ తర్వాత ఫిజికల్ టెస్టుకు పిలవబడుదురు.

గమనిక: ఎ.పి.యస్.ఆర్.టి.సి వారు ఎలాంటి కారణముచూపకనే ఈ నియామకములను ఏ సమయంలో నైనా వాయిదా వేయుటకు/రద్దుచేయుటకు అవసరమైనమేరకు తగు చర్య తీసుకొనుటకు హక్కు కలిగియున్నారు.

రీజినల్ మేనేజరు
ఏ.పి.యస్.ఆర్.టి.సి.,
కృష్ణారీజియన్, విజయవాడ.